TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 224 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.11.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో గ్రామపంచాయతీలన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలనీ, ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి శాఖల వారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు.

పట్టణాల్లో రహదారులపై చంటి బిడ్డలను ఎత్తుకుని యాచక వృత్తి కొనసాగిస్తున్న వారిని గుర్తించి శిశువిహార్‌లో ఆశ్రయం కల్పించాలని ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లల్లో ఉపాధి కల్పించే కోర్సులు ప్రారంభించాలని సూచించారు. క్యూర్, ప్యూర్ రేర్ పాలసీకనుగుణంగా వచ్చే పరిశ్రమలకు అవసరమయ్యే నిపుణులను తయారు చేయాలన్నారు. ఇందుకోసం పరిశ్రమలు స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలన్నారు. ఐటీడీఏలు పూర్తిస్థాయిలో సహకారం అందించడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆ శాఖ అధికారులను భట్టి ఆదేశించారు.

కవ్వాల్, శ్రీశైలం వంటి టైగర్ జోన్లను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా ఎకో, టెంపుల్ టూరిజం ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు యువతను చైతన్యం చేయాలన్నారు. డ్రగ్స్ వినియోగం ద్వారా జరిగే నష్టాన్ని గ్రామస్థాయిలో కళారూపాల ద్వారా ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులకు జీవనోపాధి కలగడంతో పాటు సమాజంలో మంచి మార్పు కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, సీసీఎల్ఏ సెక్రెటరీ లోకేష్ కుమార్, మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనిత రామచంద్రన్, కమిషనర్ దివ్య దేవరాజ్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ గౌతం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై చట్టబద్ధతకు ప్రయివేటు బిల్లు

గండిపేట :అమృత్ తెలంగాణ: ఆరు గ్యారంటీలకు ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్దత కల్పించేందుకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరపున ఒక ప్రయివేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం శాసనసభలోనూ మంద బలంతో బుల్డోజర్ టాక్టిక్స్ ప్రయోగిస్తున్నదని ఆరోపించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీని తమ పార్టీ నుంచి పోయిన వ్యక్తికి ఇచ్చారని, ఒక్క సెలెక్ట్ కమిటీ, స్టాండింగ్ కమిటీ, పిటిషన్స్ కమిటీ, ఇలా డిప్యూటీ స్పీకర్ కూడా శాసనసభలో లేరని అన్నారు. శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అబద్ధాలను, అసత్యాలను మాట్లాడుతూ అంకెలను తారుమారు చేస్తూ శాసనసభ సమావేశాలను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



బడ్జెట్ సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరుపై మంగళవారం రంగారెడ్డి జిల్లా గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఓరియంటేషన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.. ఈసారి కాంగ్రెస్ పెడుతున్న బడ్జెట్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. వారి హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టేందుకు ఈ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన చర్చించామని చెప్పారు. పార్టీ సీనియర్ నేతలు మధుసూదనాచారి, బండ ప్రకాష్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డితోపాటు ప్రొఫెసర్ నాగేశ్వర్ బడ్జెట్ సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరు, బడ్జెట్‌లో అధ్యయనం చేయాల్సిన అంశాలపై వివరించినట్టు తెలిపారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు మొదటి క్యాబినెట్‌లో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిందన్నారు. అందుకే ఈ సమావేశాల్లో ఆరు గ్యారంటీల అమలుపై తాము ఒక ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. దీనికి ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా అసెంబ్లీలో ఏ కమిటీలను వేయడం లేదన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ దాష్టీకం వల్ల ఇండ్లు కోల్పోయిన వెలుగుమట్ల, మూసీ బాధితులు, పేద దళిత, గిరిజనుల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. 'రాహుల్ బంధు' కాకుండా.. రైతుబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ఢిల్లీకి కప్పం కట్టడానికి డబ్బులు లూటీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

మధు పార్క్ రిడ్జ్ అపార్టుమెంట్‌కు జీరో వాల్యూ చేయడం కాదు.. అసలు జీరో వాల్యూ ఎవరికైనా ఉన్నదంటే అది రేవంత్‌రెడ్డికేనని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నాడో ఆయనకే తెలియదని, తాను తీసుకున్న నిర్ణయాలు కూడా తనకే తెలియదని బహిరంగ సభల్లో తానే చెప్తున్నాడని తెలిపారు. డే ఎకానమీని నాశనం చేసి, నైట్ ఎకానమీ గురించి మాట్లాడుతున్నాడని ఆరోపించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క ఇల్లు కట్టినట్టు నిరూపిస్తే.. తాను రాజీనామా చేస్తానని చెప్పానని, దానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని అన్నారు. తాము కట్టిన ఫ్లై ఓవర్లు, ఇండ్లు, ప్రాజెక్టులకు రంగులు పూసి కాంగ్రెస్ కట్టినవని సీఎం చెప్పుకుంటున్నారని తెలిపారు. రైతులు, వికలాంగులు, మహిళలు, కార్మికులు, అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి సమావేశాలు భవిష్యత్తులోనూ నిర్వహిస్తామనన్నారు. శాసనమండలి, శాసనసభ మధ్య సమన్వయం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

## కాసులు లేని కామన్ విద్యను అందరికీ అందించాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఆర్ఎస్ఎస్, బీజేపీ అనేవి సావిత్రిభాయి పూలే ఆశయాలకు విరోధులని పలువురు వక్తలు విమర్శించారు. అవి ఉన్నత విద్యను పేద ప్రజలకు దూరం చేస్తున్నాయని తెలిపారు. కాసులు లేని కామన్ విద్యను అందరికీ అందించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని కేవీపీఎస్ రాష్ట్ర కార్యాలయంలో సావిత్రి భాయి పూలే వర్ధంతిని ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్ ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజనీకాంత్ మాట్లాడుతూ భారత సమాజంలో వేల సంవత్సరాల నుంచి మనువాద భావాలు ప్రజల మెదళ్లను కలుషితం చేశాయని చెప్పారు. అసమానతలు సృష్టించాయని ఆందోళన వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాలకు అక్షరాన్ని నిషేధించాయని విమర్శించారు. ఆ కాలంలో అట్టడుగు వర్గాల మొట్టమొదటి అక్షరం సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజ్ నిర్మించిన జ్యోతిబాఫూలే అడుగుజాడల్లో సావిత్రిభాయి పూలే ఫాతిమా షేక్‌తో కలిసి అనేక పాఠశాలలు నడిపించిందని గుర్తు చేశారు. శూద్రులు, అస్పృశ్యులకు మొట్టమొదటి చదువుల తల్లిగా నిలిచిందని తెలిపారు. కుల వివక్షత లేని సమాజాన్ని నిర్మించేందుకు జీవితాంతం పరితపించిందని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడు శోభన్, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజరు కుమార్, కేవిపిఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, ప్రజా కళాకారుడు పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.




## విజ్ఞన వెలుగుల విప్లవ జ్యోతి




భారతీయ సామాజిక వ్యవస్థలో శతాబ్దాలుగా దళిత, బహుజనులతో పాటు మహిళలు విముక్తికి దూరమైనారు. చారిత్రకంగా శూద్ర మహిళలు కుల వ్యవస్థతో విద్యకు నోచుకోలేదు. విద్యపై, ఆస్తిపై హక్కులేకపోవడం, బాల్య వివాహం, సతీ సహగమనం వంటి క్రూరాచారం, భర్త చనిపోతే కఠినమైన జీవితం వంటి చాందస భావాలు అగ్రకుల మహిళల పాలిట శాపంగా మారాయి. ఇవన్నీ భారతీయ మహిళల చరిత్రలో ముద్రపడ్డ చేదు వాస్తవాలు. అయితే ఈ కారు చీకట్ల నుంచి సమాజ మార్పు కోసం బయలుదేరిన ఆదర్శ మూర్తి సావిత్రిబాయి పూలే.

సావిత్రిబాయి పూలే మహిళా విముక్తి దీప్తిగా చరిత్రలో నిలిచారు. 19వ శతాబ్దపు అడ్డుగోడలను ఛేదించి తన భర్త జ్యోతిరావు పూలేకు తోడుగా నిలిచారు. 'నా ధర్మాన్ని నేను నెరవేరుస్తానని' మహిళలకు విముక్తి కల్పించిన సామాజిక చైతన్య దీప్తి. ఈ మాతృమూర్తి మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయాగవ్ గ్రామంలో 1831 జనవరి 3న ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే విద్యావంతురాలై, అహ్మద్ నగర్‌లోని ఉపాధ్యాయ శిక్షణ పొందారు. అనంతరం ఆమె విద్య ఓ ఉద్యమానికి పునాది వేసింది. 1848లో పూలే బాలికల కోసం పూణేలో మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారు. బాలికలకు విద్య బోధించడానికి వెళ్లే సమయంలో అగ్రకులాలు సావిత్రిబాయిపై రాళ్లు, చెత్త, పశువుల పేడ నీళ్ళు చల్లి తీవ్ర అవమానాలు చేసేవారు. అన్నీ భరించి మహిళల జీవితంలో వెలుగులు నింపారు.

### పూలే దంపతుల సంస్కరణలు

సావిత్రిబాయి పూలే స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో 'మహిళా సేవ మండల్' సంఘాన్ని స్థాపించారు. లింగ వివక్షతకు, పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో సామాజిక అణిచివేతను, మూఢత్వాన్ని పారద్రోలి 'సత్యాన్ని' శోధించడానికి 1873లో భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి 'సత్యశోధక్' సమాజాన్ని ప్రారంభించారు. ఈ సంస్థ బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపింది. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు. బాల్యంలో వైధవ్యాన్ని అనుభవించే ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోశారు. వితంతు స్త్రీల శిరోముండనంను తీవ్రంగా ఖండించి ఆపేశారు. కరువు బారిన పడి అనాథలైన పిల్లలను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్ రావు అనే అనాథ బాలున్ని దత్తపుత్రుడిగా పెంచుకున్నారు. జ్యోతిరావు పూలే మరణించినప్పుడు చితికి నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపింది. తదుపరి సత్యసోధక్ సమాజ్ బాధ్యతలను స్వీకరించారు.


### తొలి మహిళా విప్లవకారిణి

మహారాష్ట్రలోని పూణే నగరాన్ని అతలాకుతలం చేస్తున్న తీవ్ర కరువు, ప్లేగు వ్యాధిగ్రస్తులకు సావిత్రిబాయి సేవలందించారు. చివరకు ఆమె కూడా ప్లేగు వ్యాధి బారినపడి మార్చి 10, 1897లో తుది శ్వాసవిడిచారు. సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, మహిళల హక్కుల కోసం కృషి చేసిన తొలి మహిళా విప్లవకారిణి. మరి పూలే దంపతులు ఎదుర్కొన్న అవమానాలు, త్యాగాలు, కష్టాలు ఈ తరం మహిళలకు ఎంతవరకు తెలుసు? అనేది ప్రశ్నార్థకమే. సావిత్రిబాయి పూలే అక్షర ఉద్యమాన్ని ముందుకు నడిపించడానికి ఆమె జయంతి రోజున రెండేండ్ల కిందట తెలంగాణలో ధర్మ టీచర్ యూనియన్ ఏర్పడింది. విద్యను ప్రజాస్వామీకరించాలని యుద్ధం చేస్తున్నది. ప్రస్తుతం ఆమె జయంతిని తెలంగాణ ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకొంటున్నారు.

### అవకాశాలు అందినప్పుడే

భారతదేశంలో చారిత్రకంగా కులవ్యవస్థ, సంప్రదాయాలు, పితృస్వామ్య ఆచారాల కారణంగా అణచివేయబడ్డ మహిళల సాధికారతకు కృషి వేసిన మొట్టమొదటి సారథులు పూలే దంపతులు, అంబేద్కర్. వారి కృషి వల్లనే ఈ రోజు అన్ని వర్గాల మహిళలు ఉపాధ్యాయులుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. కానీ రాజ్యాంగం ద్వారా మహిళలకు జరుగుతున్న లబ్ధి అసమానంగానే ఉంది. కిందిస్థాయి మహిళలు ఇంకా అనేక రకాల వేధింపులకు, దాడులకు, హింసకు బలవుతున్నారు. అట్టడుగు మహిళల సమస్యలు ప్రధాన చర్చల్లోకి రావడం లేదు. గ్రామాల్లో భూమిలేకుండా జీవిస్తున్న మహిళలు, మహిళా కూలీలు, కుల హింసకు గురవుతున్న మహిళల జీవితాలు ప్రధాన స్రవంతిలో కనిపించడం లేదు. భారతదేశంలో మహిళా సాధికారత గురించి మాట్లాడినట్లయితే అన్ని వర్గాల మహిళలు ఒకే పరిస్థితిలోలేరని అర్థమవుతుంది. కులం, వర్గం, ఆర్థిక స్థితి, ప్రాంతం వంటి అంశాలు మహిళల అవకాశాలను నిర్ణయిస్తున్నాయి. కనుక విద్యా, ఉపాధి, సంపద, రాజకీయాల్లో మహిళలకు సమాన అవకాశాల లభించినప్పుడే చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు ఘననివాళి.

# "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు.



కలెక్టర్ అభిలాష అభినవ్



సంబంధిత అధికారులు హాజరైన దృశ్యం

నిర్మల్ జిల్లా మార్చ్ 10 అమృత్ తెలంగాణ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజల వద్దకు మరింత మెరుగ్గా చేరవేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సిఎస్, హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ విసిలో భాగంగా జూమ్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన, సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామంలోని ఆదిత్య గార్డెన్స్ లో సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ విసిలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది పుష్కరాలు పకడ్బందీగా నిర్వహించాలి.

## అధికారులతో సమీక్ష నిర్వహించిన బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్



బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా బైంసా మార్చు 10 అమృత్ తెలంగాణ రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి పటిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వివరించారు. వివిధ శాఖల అధికారులతో వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనుల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి మొక్కలు స్వాధీనం

నలుగురు నిందితుల అరెస్ట్.
ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.
ప్రధాన నిందితుడు మిగిలిన వారిని గంజాయి ని సేవించేలా చేసి, వారి చేతనే విక్రయిస్తూ, వ్యాపారం నిర్వహణ.
420 గంజాయి మొక్కలు స్వాధీనం.
స్వాధీనం చేసుకున్న మొక్కల విలువ దాదాపు 42 లక్షలు.
యువత గంజాయికి దూరంగా ఉండాలి మాదకద్రవ్యాలు లేని జిల్లా కృషికి జిల్లా పోలీసులకు సహకరించారు.
గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.
పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.
నిందితుల వివరాలు:
A1) పవర్ మాధవ్, తండ్రి: ఆనంద్రావు, వయసు: 55 సంవత్సరాలు, నివాసం: సోన్‌పల్లి గ్రామం, సిరికొండ మండలం, ఆదిలాబాద్ జిల్లా.
A2) అత్రం దత్తాత్రి, తండ్రి: ఆత్రం మాధవ్, వయసు: 23 సంవత్సరాలు, నివాసం: ఇచోడ గ్రామం, ఆదిలాబాద్ జిల్లా.
A3) షేక్ ముజాయిద్, తండ్రి: షేక్ జావీద్, వయసు: 24 సంవత్సరాలు, నివాసం: ఇంద్రానగర్, ఆదిలాబాద్ (ప్రస్తుతం ఇచోడ గ్రామం).
A4) షేక్ ఆరిఫ్, తండ్రి: షేక్ ఫకీర్ మహమ్మద్, వయసు: 42 సంవత్సరాలు, నివాసం: ఇచోడ గ్రామం, ఆదిలాబాద్ జిల్లా.







మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి రహిత జిల్లాగా నిర్మించేందుకు చేస్తున్న జిల్లా పోలీసుల కృషికి ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. యువత ప్రజలు గంజాయి బారిన పడకూడదని గంజాయికి దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని గుర్తు చేశారు. సోమవారం ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామం నందు ప్రధాన నిందితుడు ఏ వన్ పవర్ మాధవ్ సోంపల్లి సిరికొండ గ్రామానికి చెందిన వ్యక్తి ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామం నందు తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమిలో చనగ పంట మధ్యలో గంజాయి పండిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని బృందం దాడి చేయగా నలుగురి వద్ద గంజాయి లభ్యమైనట్టు తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ వన్ వద్ద 390 గంజాయి మొక్కలు మరియు, మిగిలిన వారి వద్ద తలా పది గంజాయి మొక్కలు లభ్యమైనట్టు తెలిపారు. ఈ నలుగురికి గంజాయి సేవించి అలవాటు ఉన్నందున వారు గంజాయిని పండిస్తూ అదేవిధంగా గంజాయి ద్వారా అధిక లాభాలు పొందాలనే దురుద్దేశంతో ప్రధాన నిందితుడు ఏ వన్ పవర్ మాధవ్ మిగిలిన వారికి గంజాయి తాగడానికి ఇస్తూ మరియు జాతీయ రహదారి వద్ద ప్రయాణిస్తున్న లారీలకు అమ్ముతూ ఉండమని చెప్పేవాడు అలా అమ్మిన డబ్బుల నుండి 500 రూపాయలను మిగిలిన నిందితులకు ఇవ్వడం మరియు వారి జల్సా లకు గంజాయిని ఇస్తూ, ప్రధాన నిందితుడు గంజాయి వ్యాపారం కొనసాగుతూ ఉండగా జిల్లా పోలీసులు దానిని అడ్డుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. వీరందరూ పథకం ప్రకారం గంజాయిని పండిస్తూ, అమ్ముతూ, సేవిస్తూ జల్సా లకు పాల్పడే వారని తెలిపారు. పట్టుపడ్డ గంజాయి మొక్కలు దాదాపు 420 ఉండగా వాటి విలువ బహిరంగ మార్కెట్లో 42 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని వాటికి ప్రజలు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఇప్పటివరకు తమ పొలాలలో గంజాయి పండించిన 40 వ్యక్తులకు రైతుబంధు, ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. అనుమానం ఉన్న వ్యక్తులపై గంజాయి టెస్టింగ్ కిడ్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి.

## మెగా వైద్య శిబిరం కి అనూహ్యస్పందన...

### - మెగా వైద్య శిబిరం ప్రారంభించిన బోథ్ నియోజవర్గ ఇంచార్జి ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ పట్టణ కేంద్రం లోని మార్కెట్ యార్డ్ లో బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యం లో ARK,అదిలాబాద్ వారి సహకారం తో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం ను బోథ్ నియోజ వర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి అని ఆరోగ్యమే మహా బలం అన్నారు మరియు ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అని పేద,మధ్యతరగతి వారు జిల్లా కేంద్రం కి వెళ్ళి పెద్ద పెద్ద ఖర్చు పెట్టుకొనే స్తోమత లేదని ఇలా ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉపయోగ పడుతుంది అని తెలిపారు అలాగే ఇలా ఎవరికి అయినా పేద,మధ్య తరగతి కుటుంబాలు కి మెరుగైన వైద్య కోసం నేను ఎల్లపుడు సహకారం అందిస్తా అని తెలిపారు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో లక్షల LOC చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఇస్తున్నాం అని తెలిపారు ప్రతి పేద,మధ్య తరగతి వారికి వైద్యం కొరకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా అని తెలిపారు అలాగే ఇంత పెద్ద మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ కి మరియు ARK వైద్య బృందం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి వైద్య శిబిరాలు ఇంకా నిర్వహించి పేద,మధ్య తరగతి వారికి సహాయం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ మరియు ఏ ఆర్ కే ఆసుపత్రి వైద్యులు సిబ్బంది స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ సన్నీ రెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్లరాజుయాదవ్, నాయకులు నరసింహ దాస్,చట్లఉమేష్ నాగేందర్,అబ్రార్, రహీముద్దీన్,ం ఎసాకిర్,అచ్యుతనందరెడ్డి. వినయ్ రెడ్డి,ఉమేష్,యూసఫ్,తదితరులు పాల్గొన్నారు

# తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి..

## తుమ్మడిహెట్టి కాంగ్రెస్ పార్టీ డ్రీమ్ ప్రాజెక్ట్..
## త్రాగు, సాగు నీటితో పాటు, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగం..
## మీడియా సమావేశంలో:మాజీ మంత్రి జీవన్ రెడ్డి.







జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 10: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఉత్తర తెలంగాణ సస్య శ్యామలం చెందేందుకు గోదావరి దిగువన వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకునేందుకు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారు.ప్రాణహిత నది నీటి హక్కును వినియోగించుకునేందుకు తుమ్మడి హేటి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు కాలువలు,కూడా. నిర్మించారు. హైదరాబాద్, రంగారెడ్డి కి కూడా త్రాగునీరు, పారిశ్రామిక,అవసరాలకువినియోగించుకునేందుకు ఎంతో అవసర.తుమ్మడి హేటి వద్ద టెండర్ దశలోనే నిలిచిపోయింది.2023 అక్టోబర్ లో 7వ బ్లాక్ వద్ద కుంగి పోవటంతో నీటిని తరలించే అవకాశం లేకుండా పోయింది.మేడిగడ్డ అన్నారం, సుందిల్ల కు మరమ్మతులు చేపట్టాలని జాతీయ డ్యామ్ సేఫ్టీ సంస్థ సూచించింది.రాష్ట్ర ప్రభుత్వమే మరమతు చేపట్టి కాంట్రాక్టర్ వద్ద రికవరీ చేయవచ్చు.అవసరమైతే క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టవచ్చు. తుమ్మడిహెట్టి బ్యారేజ్ నిర్మాణం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కూడా చేర్చింది.తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపడుతామని రాహుల్ గాంధీ చెప్పారు.152 మీటర్ల నీటినితరలించేందుకు తవ్విన కాలువలు 148 మీటర్ల నీటిని తరలించేందుకు రీ డిజైన్ చేయవచ్చు.జైపూర్ వాగు నుండి సుందిల్ల లిఫ్ట్ తో ఎల్లంపల్లి కి నీటిని తరలించవచ్చు.తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం, నీటి తరలింపు, కాలువల రీ డిజైన్ కు పదివేల కోట్లకు మించదు.ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు ముసి నది ప్రక్షాళనకు, హైదరాబాద్ వరంగల్, మెదక్, నల్గొండ సగం రాష్ట్రానికి ప్రాణహిత నది జలాలను వినియోగించుకోవడం.. రాష్ట్రానికి ఆయువుపట్టు గోదావరి, ప్రాణహిత నది జలాలు రెండేళ్లుగా ప్రకృతి సహకరించింది.. వర్షాభావ పరిస్థితుల లు ఏర్పడితే రాష్ట్రం త్రాగు నీరు, సాగు నీరు కు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.మేడిగడ్డ పునరుద్ధరణ, నిర్మాణ వైఫల్యమా.. నిర్వహణ లోపమా..ఏదైనా..మేడిగడ్డ పునరుద్ధరణ చేసి, వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు ప్రాధాన్యతతో నిధులు కేటాయించాలి..

# గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు ఘన సన్మానం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 10: మెట్ పల్లిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌లుగా గెలుపొందిన మున్నూరు కాపు, ప్రజాప్రతినిధులకు గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్‌తో పాటు కౌన్సిలర్లు బొడ్ల రమేష్, నునుగొండ నరేష్, మాసుల ప్రవీణ్, బొడ్ల ఆనంద్, నాయకులు ధోనికెల నవీన్, బొడ్ల నగేష్ అరిగెల రాకేష్‌లకు శాలువాలు కప్పి సంఘం సభ్యులు అభినందించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మరియు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని మున్నూరు కాపు కుటుంబాలకు ఎప్పుడైనా ఏ ఆపద వచ్చినా తాము ముందుండి సహకరిస్తామని తెలిపారు. అలాగే పట్టణంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంగు గంగాధర్, ఓల్లాడపు లింబాద్రి, బొడ్ల రాజేందర్, ఎశమేని గణేష్, బూరుగు గంగారెడ్డి బొడ్ల రాహుల్, జెట్టి రాజు, సంగు ప్రతాప్, కోట దుర్గరాజు, నోముల శివ, , వంగరాజు, బోయిని హనుమండ్లు, ఆకుల మారుతి షేర్ నర్సారెడ్డి, పూప్పల నగేష్ తదితర కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ కల్పన కల సహకారం చేసుకున్న యువత.

**67 కంపెనీలలో 4000 వరకు ఉద్యోగ అవకాశాలు.**
**వివిధ రంగాలలో 2100 ఉద్యోగాలు సాధించిన యువతీ యువకులు.**
**7500 వరకు పాల్గొన్న నిరుద్యోగ యువతి యువకులు.**
**భారీగా పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు.**
**చదువుకు తగ్గట్టు ఉద్యోగం.**
**సంతోషం వ్యక్తం చేసిన వందలాదిమంది నిరుద్యోగులు**
**పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్ రావు,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,**
**ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మా బొజ్జు పటేల్, ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మట్, ఇతర అధికారులు.**
**నిరుద్యోగ కల సహకారం చేసుకున్న ఆదివాసి యువత, యువకులు.**
**13 వేల నుండి 45 వేల వరకు వేతనం ఉన్న ఉద్యోగాలకు ఎంపికైన యువత.**
**ఐటీ, హెల్త్ కేర్,బ్యాంకింగ్, నాన్ ఐటీ, ఆటోమొబైల్, నర్సింగ్, మార్కెటింగ్, డ్రైవింగ్, సెక్యూరిటీ, టెక్నికల్, ఫార్మ, హెచ్ఆర్ మరియు ఎయిర్ పోర్ట్ రంగాలలో ఉద్యోగాలు.**
**మధ్యవర్తులు లేని ఉద్యోగ కల సాకారం చేసిన జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలియజేసిన యువతి, యువకులు.**



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు బొజ్జు పటేల్



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దూరదృష్టితో జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ దాదాపు నాలుగువేల ఉద్యోగాల కల్పనకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు ఆదిలాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలోని 67 కంపెనీలు పాల్గొని యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 7500 యువత పాల్గొని జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఐటీ కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు, హెల్త్ కేర్, బ్యాంకింగ్, ఆటోమొబైల్, నర్సింగ్, మార్కెటింగ్, డ్రైవింగ్, సెక్యూరిటీ, టెక్నికల్, ఫార్మ, హెచ్ఆర్ మరియు ఎయిర్ పోర్ట్ ల నందు 13 –40 వేల రూపాయలు జీతం వచ్చే ఉద్యోగాలను యువత సాధించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ ఉద్యోగం వచ్చిన యువత చేజార్చుకోవద్దని, వచ్చిన ఉద్యోగాన్ని చక్కగా నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగాలని యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెదలాలని తెలిపారు. చదువుకు తగ్గ ఉద్యోగం వచ్చిన వారు ముఖ్యంగా అంచలంచలుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని సుమారుగా 2100 ఉద్యోగాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ఎటువంటి బ్రోకర్లు లేకుండా మధ్యవర్తులు లేకుండా ఉద్యోగం సాధించడంతో చాలా సంతోషం, ఆనందకరమని, ఉద్యోగం సాధించిన యువతి యువకులు తమ కృతజ్ఞతలు జిల్లా పోలీసు శాఖకు తెలియజేశారు. ఈ


హాజరైన యువతి యువకులు

కార్యక్రమంలో జిల్లా జడ్జి కే ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మా బొజ్జు పటేల్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఎఎస్పి లు పి మౌనిక, రుత్విక్ సాయి కొట్టే, డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, పోతారం శ్రీనివాస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ముఖ్యంగా 24ఔ7 జాబ్ ఏజెన్సీ నిర్వాహకులు పుల్లూరి చందర్, స్కిల్ ట్రైనర్ రఘురామరాజు, 67 కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఒకే పనిని రెండవసారి ప్రారంభించడం హేయమైన చర్య.

## ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘించరాదు.. బి ఆర్ ఎస్ నాయకులు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 10, జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని మహిళా భవన నిర్మాణ పనులకు రెండవసారి భూమి పూజచేసి అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘించారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు . ఈనెల 6వ తేదీన మొదట అధికారులతో కలిసి కోరుట్ల ఎంఎల్ఏ సంజయ్ ఆ బిల్డింగ్ పనులకు భూమి పూజచేసి విషయం తెలిసిందే, అదే పనిని 9న కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు అధికారులతో కలిసి మళ్ళీ భూమి పూజ చేయడం ప్రోటోకాల్ కి విరుద్ధమని బి ఆర్ ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం నియోజవర్గ కార్యక్రమాలను ప్రారంభించేది ఎంఎల్ఏనే అని, కనీస ప్రజల మద్దతు లేని మూడవ స్థానంలో నిలిచిన వ్యక్తితో మరొక్కసారి అధికారిక కార్యక్రమాలు చేస్తే ఎక్కడెక్కడి పర్యటనలనైన అడ్డుకుంటామని, బిఆర్ఎస్ సర్పంచ్ లు ఉన్న గ్రామాల్లో వారికి తెలియకుండా లబ్ధిదారులకు పత్రాల పంపిణీ చేయడం సరికాదని ,అలాచేస్తే కాంగ్రెస్ సర్పంచ్ లు ఉన్న గ్రామాల్లో వారికి కనీస విలువ కూడా ఇవ్వొద్దని చెప్పడమే అవుతుందని అన్నారు. గ్రామాల్లో బెల్ట్



షాప్ ల మూసివేత గురించి జువ్వాడి నరసింగరావు చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులకే ఎక్కువ బెల్ట్ షాప్ లు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీకి పోరాటం కొత్త కాదని, అక్కడన్నుండే పోరాటం ప్రారంభించడానికి పార్టీలకతీతంగా సిద్ధమని పేర్కొన్నారు. "ఎన్నో ఉన్నతమైన చదువులు చదివిన మీరు (అధికారులు) గెలవని వ్యక్తులకు ప్రోటోకాల్ వర్తింపచేసి మనగొప్ప ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దని" హితవు పలికారు ఇకముందు ఇలా జరిగితే ఈ విషయాన్ని జిల్లాకలెక్టర్ వరకు , అవసరమైతే అసెంబ్లీనీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మొగిలిపేట గొర్రెపల్లి ,హుస్సేన్ నగర్ మాజీసర్పంచ్ లు వనతడుపుల నాగరాజు, కదుర్క నర్సయ్య ,సయ్యద్ హైదర్ హుస్సేన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, ముద్దం శరత్ గౌడ్ , డీలర్ మల్లయ్య , దౌడే గంగనర్సయ్య, తోట రాజారెడ్డి , మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు లింగస్వామి,మండలానికి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళకు TUTF ఆర్థిక సాయం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హిందీ ఉన్నత పాఠశాలలో గతంలో విద్యా వాలంటీర్‌గా పనిచేసిన పవార్ మీరా గారు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె గతంలో పనిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మల లచ్చిరాం గారిని సంప్రదించారు. ఈ విషయాన్ని ఆయన TUTF జిల్లా శాఖ దృష్టికి తీసుకెళ్లగా, TUTF వాట్సాప్ గ్రూప్ ద్వారా సభ్యుల నుండి విరాళాలు సేకరించారు. ఈ విధంగా మొత్తం 26,000 సేకరించబడింది. ఈ నిధులను ఈరోజు పవార్ మీరా గారి ఇంటికి వెళ్లి TUTF రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లచ్చిరాం, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంద్రత్ నారాయణ, అదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్ కలిసి ఆమెకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, మీరా గారు ప్రస్తుతం తీసుకుంటున్న ఆయుర్వేద వైద్యం కొనసాగిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెకు ధైర్యం చెబుతూ TUTF సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు.





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చి 10: మండల కేంద్రం, మార్కెట్ కమిటీ కార్యాలయం ఈ రోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయక నిధి కింద అర్హత మీరిన 22 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. (10 లక్షల 60 వేల రూపాయలు ) విలువైన చెక్కులను పంపిణీ చేయగలిగాము. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు చేతుల మీదుగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రి సహాయక నిధి పథకం ద్వారా పేదలు, అసహాయులు, వైద్య అవసరాలు, విద్య, వ్యాపారాలు మొదలైన రంగాల్లో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడం జరుగుతోంది. ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఈ 22 మంది లబ్ధిదారులు తమ అవసరాలకు ఈ సహాయం ఉపయోగకరంగా ఉంటుందని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోడిగం రాజు వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, మండల అధికారులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొత్తగా ఏర్పడిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు అందరూ ఈ సందర్భాన్ని సంతోషంగా జరుపుకున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇలాంటి ప్రజాసేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి, ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రజలకు అందేలా కృషి చేస్తామని జువ్వాడి నర్సింగ్ రావు ప్రస్తావించారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో ప్రజల సంక్షేమం, సేవా భావంతో ముందుండి, ప్రతి ఒక్కరి డోర్‌స్టెప్‌కు ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో అచంచలంగా నిలబడుతోంది. ఈ సహాయం పొందిన అందరిని హృదయపూర్వకంగా,అభినందిస్తూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో ఇలాంటి పథకాలు మరిన్ని అమలు చేస్తూ ప్రజలకు మరింత మేలు చేయాలని కోరుకుంటున్నాము.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాత సావిత్రి బాయి పూలే వర్ధంతి


సావిత్రి పూలే పూలమాల వేస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈరోజు తేది:10.03.2026 మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మాల సంక్షేమ సంఘ జిల్లా శాఖ భవనం న్యూ హౌసింగ్ బోర్డ్, ఆదిలాబాద్ లో మాత సావిత్రి బాయి పూలే 130 వ వర్ధంతి ని జరుపుకోవడం జరిగింది. మాత సావిత్రి బాయి పూలే చేసిన సంఘ సంస్కరణ సేవలను స్మరించుకుంటూ ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్ గారు మాట్లాడుతూ..... సావిత్రిబాయి పూలే జనవరి 3 వ తేదీ 1831 సంవత్సరం లో మహారాష్ట్ర లోని సతారా జిల్లా నయాగావ్ గ్రామం లో జన్మించారు అని తెలిపారు. 1848 వ సంవత్సరంలో బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాల ప్రారంభించడం జరిగింది. స్త్రీ విద్య, మహిళా హక్కులు, అంటరాని తనం నిర్మూలనకు కృషి చేశారు. ప్లేగు వ్యాధి సోకిన వారికి సేవలు అందించి, చివరికి ఆమె కూడా అదే వ్యాధి సోకి కన్ను మూశారని తెలియజేశారు. ఆమె నడిచిన దారిలో మనం కూడా నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పాశం రాఘవేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులుబేర దేవన్న గారు, సీనియర్ నాయకులు సింగరి అశోక్ అసోసియేట్ అధ్యక్షులు ముచ్చ రఘు గారు,మేదరి స్వామి ఉపాధ్యక్షులు శ్రీ బోండ్ల వెంకటస్వామి గారు, తదితరులు పాల్గొన్నారు

# మసిగుండ్లపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం

మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ గోదా శ్రీశైలం యాదవ్ చెప్పారు. మంగళవారం మండలంలోని మసిగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని పేర్కొన్నారు. అధ్యాపకులు చెప్పే పాఠాలను ప్రతి విద్యార్థి కూడా శ్రద్ధగా వినాలని చెప్పారు. ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తి ఎలా ఉందో తోటి విద్యార్థులకు అర్థమైందని , భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులే ఉపాధ్యాయులే తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ విధులు నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా వైష్ణవి, సౌమ్య, మండల విద్యాధికారిగా అక్షర, ప్రధానోపాధ్యాయులుగా నవదీప్ విధులు నిర్వహించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్



రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ జనార్దన్, ఉపాధ్యాయులు రాజేష్, గ్రామ పెద్దలు వెంకటయ్య, మల్లేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లాస్థాయి పర్యవేక్షణ బృందం



మిరుదొడ్డి :అమృత్ తెలంగాణ: భూంపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లాస్థాయి పర్యవేక్షణ బృందం పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను పర్యవేక్షించడానికి సందర్శించారు. ఇందులో భాగంగా ఉదయం ప్రార్ధన సమయానికి పర్యవేక్షణ బృందం వచ్చి ప్రార్ధనలో జరిగే అంశాలు, తరగతి గది పరిశీలన, విద్యార్థులలో తెలుగు ఆంగ్లం మరియు గణిత సామర్థ్యాల పరిశీలన, పూర్వ ప్రాథమిక తరగతి పరిశీలన, వర్క్ బుక్ , నోటుబుక్కుల పరిశీలన , మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలు, బోధన అభ్యసన సామాగ్రి, బోధన అభ్యసన ప్రక్రియ, టీచర్ హ్యాండ్ బుక్ ,టెక్స్ట్ బుక్, వర్క్ షీట్ల అలైన్మెంట్ పేరెంట్ టీచర్స్ మీటింగ్ రిజిస్టర్ ల నిర్వహణ తదితర అంశాలపై చర్చించి అక్కడ జరిగే కార్యక్రమాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలు ఉండడం వల్ల ఉపాధ్యాయులను విద్యార్థులను పర్యవేక్ష బృందం అభినందించారు. పాఠశాల నిర్వహణకు సహకరిస్తున్న వారిని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా ఇకముందు కూడా మరింత మెరుగ్గా కార్యక్రమాలు కొనసాగించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ బృందం నోడల్ అధికారి శ్రీ కోల పద్మా రెడ్డి, నాగేందర్, లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ ఉపాధ్యాయులు రాజేశ్వరి, ఇందిరా, బాలకృష్ణ, విద్యా వాలంటీర్లు సరిత,, నవితలు, పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలు.. ట్యాంకర్ తో నీళ్లు పడుతున్న రైతు



వీర్నపల్లి అమృత్ తెలంగాణ: భూగర్భజాలాలు ఎండిపోవడంతో బోర్లు, బావుల్లో నీరు అడుగం టిపోతున్నాయి. వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన తౌట్ రాజు 1 ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమిలో ఎకరం వరిపంట వేశాడు. ఈ ఏడాది వేసిన బోరు పై ఆధారపడి వరి పంట సాగు చేశారు. బోరు బావి నీరు సరిపోకపోవడంతో పొట్టదశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్ ద్వారా నీళ్లు తీసుకువచ్చి పొలానికి పెడుతున్నాడు. ఒక్కో ట్యాంకర్కు 500 రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని, పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్ల నీరు పోసిన సరిపోతలేవన్నారు. పొట్టదశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సివస్తుందని, పరిస్థితి ఇలానే ఉంటే చాలా మంది రైతుల పొలాలు ఎండిపోతాయి. ఎత్తిపోతల పథకం ద్వారా చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేసి చెరువులను నీటితో నింపి సాగు నీరు అందించాలని కోరారు అలాగే పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

# మస్టర్ వేతనాలు పెంచాలంటూ లారీ డ్రైవర్స్, క్లీనర్స్ ఆందోళన



మల్హర్ రావు :అమృత్ తెలంగాణ: లారీ, టిప్పర్ డ్రైవర్స్, క్లినర్స్ మస్టర్ వేతనాలు పెంచాలంటూ కాకతీయ టిప్పర్, డ్రైవర్స్, క్లినర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బెతూ సమ్మయ్య, కార్యదర్శి సూరం సురేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు తాటిపాముల రాజబాబు ఆధ్వర్యంలో మండలంలోని నాగులమ్మ చౌరాస్తాలో మంగళవారం ఆందోళన చెపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత మార్కెట్ లో పెరిగిన నిత్యావసర సరుకులు, ఇంటి అద్దె, వైద్యం తదితర ఖర్చుల నేపథ్యంలో డ్రైవర్ కు రూ.వేలు, క్లినర్ కు రూ.1000 రోజువారీ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం డ్రైవర్ కు రూ.1,550, క్లినర్ కు రూ.600 వేతనాలు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డ్రైవర్ కు సంవత్సరం బోనస్ పూర్తిగా చెల్లించాలని, ఒక రోజు ఓనర్ రూ.30 చొప్పున బోనస్ చెల్లించాలని, క్లినర్ రానిరోజు సగం వేతనం డ్రైవర్ కు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్, క్లినర్స్ పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ వ్యతిరేకులు సస్పెన్షన్



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: జాతీయ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ నిర్ణయాలను విభేదించి జిల్లాలోని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెబెల్స్ గా పోటీ చేసిన అభ్యర్థులతో పాటు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని ఆయన వివరించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాగుల రాము గౌడ్, హైమద్ పాషా, కుమ్మరి శేఖర్, ఇర్ఫాన్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వెంగల అశోక్ శ్రీరాముల వెంకటేశం గోనె శరణ్య బూర యాదగిరి లను సస్పెండ్ చేసినట్లు జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ప్రకటించారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!


శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది



బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.


# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది




గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com